01ATP17F_01ATP17F.qxd 17-04-2023 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 18 ఏప్రిల్ 2023 పేజీలు : 04

సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న కలెక్టర్ గౌతమి

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన అనంతపురం కలెక్టర్ గౌతమి

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

సోమవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

స్పందన అర్జీలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపండి

- రిజిస్ట్రేషన్ వద్ద ఆలస్యం కాకుండా అదనపు సిబ్బందిని నియమించండి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

స్పందనఅర్జీలను సకాలంలో నాణ్యమైన పరిష్కారం అందించాలని శ్రీసత్యసాయి జిఆల్ల కలెక్టర్ పి.ఆరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ పాల్గొని జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించే స్పందన గ్రీవ్స్ అర్జీలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పకప్పుడు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయిలో గ్రీవెన్స్‌కు అర్జీలు తక్కువగా వస్తున్నాయని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టరేట్ నందు అర్జీలు రాసే సమయంలో, రిజిస్ట్రేషన్ చేసే వద్ద అర్జీదారులకు ఆలస్యం కాకుండా చూడాలని, ఇందుకు కోసం అవసరమైన సిబ్బంది నినియమించాలన్నారు. స్పందన కార్యక్రమం వద్ద అర్జీ దారులు వేచి ఉండేందుకు వీలుగా కుర్చీలు వేయించాలని, అన్ని రకాల సదు పాయాలు కల్పించాలన్నారు. అన్ని శాఖల జిఆల్ల అధికా రులు వారు పని చేస్తున్న ప్రదాన కార్యాలయం ప్రాంతం లోనే నివాసముండాలని, తద్వారా క్రింది స్థాయి అధికా రులు కూడా పనిచేసే చోట నివాసముంటూర న్నారు. అధికారులు అనుమతితీసుకోకుండా బయటకు ఎక్కడకూ వెళ్ళరాదని, ప్రతి వారం ఆయా శాఖల అభివృద్ధిపై పురోగతి చూపించారా? లేదా? అనేది పరిశీలించడం జరుగుతుందన్నారు. వచ్చే యేడాది చాలా కీలకమని, అధికారులందరూ కష్టపడి పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, సిపిఓ విజయ్‌కుమార్, డ్వామా పి.డి.రామాంజినేయులు, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి,జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిఇఓ మీనాక్షి, డిసిఓ కృష్ణా నాయక్, జిఆల్ల పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, బిసి వేల్ఫేర్ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నా కొడుకు నుండి న్యాయం చేయాలని ఓ వృద్ధురాలు జిల్లా ఎస్‌పికి వినతి

- జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందనకు 88 పిటీషన్లు

- పిటీషనర్ల సమస్యలపై తక్షణ పరిష్కారం చూపాలని పోలీసు అధికారులతో జూమ్ ద్వారా మాట్లాడిన ఎస్‌పి

జిల్లా ఎస్‌పికి సమస్య విన్నవిస్తున్న వృద్ధురాలు

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

19 లక్షల విలువైన ఇంటిని అమ్మించి ఆ డబ్బును కొడుకు వాడుకున్నాడని ఆ డబ్బు ఇవ్వకపోగా నా సంరక్షణ బాధ్యతలు పట్టించుకోలేదని స్థానిక నీరుగంటివీధికి చెందిన ఓ వృద్ధ తల్లి జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు ముందు గోడు వెల్లబోసుకుంది. కొడుకు నుండి న్యాయం చేయాలని విన్నవించింది. ఎస్‌పి స్పందిస్తూ ఈ వృద్ధురాలి సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని ఒన్‌టౌన్ సిఐ రవిశంకర్‌రెడ్డిని ఎస్‌పి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.శ్రీనివాసరావు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 88 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్‌పి ముఖాముఖిగా మాట్లాడారు. భూతగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, చిన్న చిన్న రస్తా వివాదాలు, తదితర సమస్యలపై స్వేచ్ఛగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఇ.నాగేంద్రుడు, ఎస్‌బి సిఐ ఇందిర, టెక్నికల్ ఎస్ఐ సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

అనంతపురం రైల్వే స్టేషన్‌ని సందర్శించిన ఎంపి రంగయ్య

- సమస్యలపై అధికారులతో చర్చలు - బోగీలు ఎక్కడ ఆగుతున్నది డిస్‌ప్లే బోర్డు పెట్టండి

- మూడు వారాల్లో పరిష్కరిస్తామని అధికారులు హామీ

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారిరంగయ్య సోమవారం సందర్శించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. రైల్వే స్టేషన్ పరిసరాలు తిరిగి సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులతో ప్రత్యేక సమావేశం అనంతపురం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తలారి రంగయ్య నిర్వహించి చర్చించారు. రైలు బోగీ ఎక్కడ ఆగుతుంది అనే సమాచారం ప్రయాణికులకు తెలిపే విధంగా డిస్‌ప్లే స్క్రీన్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులని ఆదేశించారు. అలాగే వయో వృద్ధులు, వికలాంగులకు వేరే ప్లాట్ ఫారంకి వెళ్లడానికి వీలుగా లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత సెక్షన్ అధికారులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపి చెప్పిన సమసమస్యలని మూడు వారాల్లో పరిష్కరిస్తామని అధికారులు ఎంపి తలారి రంగయ్యకి విచారణ ఇచ్చారు. ఎంపి రంగయ్యతోపాటు రిటైర్డ్ రైల్వే స్టేషన్ మాస్టర్ అశ్వర్థనాయక్, మొదటి రోడ్ శివాలయం దేవాలయం, మాజీ చైర్మన్ జయ చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపి రంగయ్య రైల్వే స్టేషన్ తనిఖీ చేసి అధికారులతో చర్చిస్తున్న దృశ్యం

మిషన్ వాత్సల్య పథకంకు లబ్ధిదారులను గుర్తించండి

- గోనుగుంట్ల సూర్యనారాయణ పిలుపు

మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకమైన మిషన్ వాత్సల్య పథకంకు లబ్ధిదారులను గుర్తించి ధరఖాస్తులు చేయించాలని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల్లి, తండ్రిలేని అనాథ పిల్లలను ఆదుకునేందుకు ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకానికి రూపకల్పన చేశారని ఆయన తెలిపారు. అర్హులైన అభాగ్య పిల్లలకు కేంద్రప్రభుత్వం నెలకు రూ.4వేలు పరిహారం అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో పర్యటించి విధివంచితులైన పిల్లలను గుర్తించి వారిచేత ఈ నెల 30లోపు ధరఖాస్తులు చేయించాలని ఆయన సూచించారు. సాధ్యమైనంతమంది పిల్లలను గుర్తించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని ఆయన సూచించారు. మిషన్ వాత్సల్యకు ధరఖాస్తులు చేసేందుకు పిల్లల జననదృవీకరణ పత్రంతో పాటు ఆధార్‌కార్డు, తల్లి ఆధార్‌కార్డు, తండ్రి ఆధార్‌కార్డు, చనిపోయిన తల్లితండ్రుల మరణదృవీకరణ పత్రాలు, మరణానికి గల కారణము, సంరక్షుకుడి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల దృవీకరణ పత్రము, అభ్యర్థుల పాస్‌పోర్ట్‌సైజు పోటో, స్టడీ సర్టిఫికేట్, ఆధాయదృవీకరణ పత్రము, ధరఖాస్తులు చేసినవారి వ్యక్తిగత బ్యాంకు ఖాతా నంబరు, లేదా తల్లి, తండ్రి, సంరక్షకునితో కలిసిన జాయింట్ అకౌంట్ బ్యాంకు ఖాతాలను జతపరచాలని ఆయన సూచించారు. నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులను గుర్తించి దగ్గరఉండి వారిచేత డాక్యుమెంటేషన్ చేయించాలని ఆయన కోరారు. ఈ పథకానికి లబ్దిదారులను గుర్తించి నిరుపేదలైన పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని ఆయన కోరారు. అభాగ్యుగలైన పిల్లల చదువులు ఆగకూడదన్న ఉద్దేశ్యంతో ప్రధాని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సాధ్యమైనంత ఎక్కువమందికి లబ్దిచేకూరేలా చూడాలని ఆయన కోరారు. అనంతపురంలోని తన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

29 వాహనాలు స్వాధీనం

ద్విచక్రల వాహనాల దొంగతో పోలీసు సిబ్బంది

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనాల అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసి వారి నుండి 29 వాహనాలు పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ ఇన్‌చార్జి ఎస్ఐ జమీల్‌భాష,సిసిఎస్ ఎస్ఐ వెంకటేష్ విలేకర్ల సమావేశంలో తెలియ జేశారు.. వివరాల్లో కివెలితే దర్మవరం చెందిన వీరనారప్ప ద్విచక్ర వాహనం పోయిందని ఈ నెల 13వతేది బుక్కరాయసముద్రం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ ఆదేశాల మేరకు సిసిఎస్ డిఎస్పీ మహబూబ్‌భాష, అనంత పురం డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి,శింగనమల సిఐ అష్రార్‌భాష,ఆదేశాల మేరకు వాహనాలను దొంగలిస్తున్న వారి పై నిఘా పెట్టారు.ఈ దినం రాబడిన సమాచారం కొరకు బుక్కరాయసముద్రం చెరువు కట్ట సమీపంలో ఉన్న గోశాల వద్ద దొంగలించిన వాహనాలను ఒక చోట ఉంచి అందులో ఒక వాహనం తీసుకొని వెళ్ళుతుండగా పోలీసులకు అనుమానం వచ్చి సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు దూదేకుల బాబు తండ్రి హొన్నూర్‌సాబ్ గ్యాడిగుంటే గ్రామం నాగులమడక మండలం తుంకూరు జిల్లా కర్నాటక రాష్ట్రం అని తెలియజేశారు.ఇతను చెడువెసనాలకు బానిసైయి కార్నాటక,అనంతపురం, తిరుపతి పలు చోట్ల ద్విచక్రవాహనాలను దొంగలించేవాడని తెలిపారు.అతని నుండి దొంగలించిన వాహనాలను స్వాదినం చేసుకొని నిందుతుని కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ద్విచక్రవాహనాలు పోగొట్టుకున్న వారు ఎవరైయినా ఉంటే బండి రికార్డులు తీసుకొని పోలీసుస్టేషన్‌ల్లో కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శీనా, సురేంద్ర, నాగేంద్ర, వీరనారప్ప, సురేంద్ర, భాష, తదితరులు పాల్గొన్నారు.

స్వాదీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

సంక్షేమంలో దేశానికి ఆదర్శం ఏ.పి. : ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు ప్రజలతో మాట్లడుతు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపాలన సాగిస్తున్నరని నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేస్తున్నారని వివరించారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారు.సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు పాలన మరింత చేరువగా చేశారన్నారు.సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి అవ్వ,తాతలను అక్కచెల్లెమ్మలని అడుగుతూ ఉంటే సంక్షేమ పథకాలన్ని మాకుఅందుతున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన మాకు మంచిగా ఉందని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నరు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆలూరి రమణరెడ్డి,చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి,జడ్పిటీసి నీలం భాస్కర్,సింగిల్‌విండో అధ్యక్షులు గువ్వల పెద్దవెంకటరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బయపరెడ్డి, ఎంపిడిఓ తేజోత్స్న,నరేష్, గంగరాజు,వైస్‌సర్పంచు శ్రీనివాసురెడ్డి, వైస్ఎంపిపి లోఖ్మనారాయణ, బుల్లేనారాయణస్వామి నాగ,నాగరాజు, చికెన్‌నారాయణ స్వామి,శ్రీనివాసురెడ్డి, రామక్రిష్ణరెడ్డి తోపాటు పలువురునాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలగురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

ఇసుక అక్రమంగా తరలిస్తే ట్రాక్టర్లను కాల్చేస్తా

-మున్సిపల్ చైర్మన్ జె.సి,ప్రభాకర్‌రెడ్డి హెచ్చరిక

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి శాసన సభ నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే ట్రాక్టర్లను కాల్చేస్తానని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. తాడిపత్రిలో సోమవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తున్న విషయంపై పలుమార్లు భూగర్భ గనుల శాఖ, పోలీసు అధికారులకు, ఎంఆర్ఓ, ఎండిఓ తదితర అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదన్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదన్నారు. తాడిపత్రి ఎంఎల్ఏ చెప్పినట్లే అధికారులు నడుచుకుంటున్నారని నిబంధనలకు విరుద్దంగా ఇసుక, మట్టి తరలిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆక్రోశం వెల్లగక్కారు.

స్పందనలో 265 అర్జీలు

- నిర్ణీత గడువులోపే స్పందన అర్జీలను పరిష్కరించండి

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అర్జీని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నిర్ణీత గడువులోపే స్పందన అర్జీలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 265 అర్జీలను ప్రజల నుండి జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, అన్సెట్ సిఇఓ కేశవనాయుడు, ఆర్డీఓ మధుసూదన్, జెడ్‌పిసిఇఓ భాస్కర్‌రెడ్డి, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్పందన కార్ యక్రమంలో ప్రజల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. భూగర్భగనులు, జిల్లా ఉపాధి కల్పనాధికారి, కూడేరు, నార్పల, రాప్తాడు తహశీల్దార్లు, ఉరవకొండ గ్రామ వార్డు సచివాలయానికి చెందిన మండల అధికారులకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున ఆరు అర్జీలు మరో 24 గంటల్లో గడువు తీరనున్నందున వెంటనే వాటిని నాణ్యతగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జెసి ఆదేశించారు. అలాగే పంచాయతీరాజ్‌శాఖకు చెందిన కణేకల్ ఇఒ, ఉరవకొండ ఉద్యానశాఖ అధికారి, గార్లదిన్నె, రాప్తాడు మండల సర్వేయర్లు ఇన్‌కరెక్ట్ ఎండార్స్మెంట్లను అధికారులకు పంపడం జరిగిందని వాటిని వెంటనే పరిశీలించి పంపాలన్నారు. అర్జీదారులకు పంపే ఎండార్స్మెంట్లను క్షేత్రస్థాయి అధికారులు సక్రమంగా పంపుతున్నారా లేదా ఉన్నతాధికారులు పరిశీలించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలకు సంబంధించిన అధికారులు ఆ సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఇంకా పంపలేదని వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే చర్యల నివేదికను సిపిఓకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు హాజరైన ప్రజలు

దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి కారు బోల్తా

- వ్యక్తి అక్కడికక్కడే మృతి

ప్రమాదంలో మృతి చెందిన ఉమాపతి

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సోమవారం దేవరకొండ పై వెలసిన శ్రీ కొండమీదరాయుడుస్వామి దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదశాత్తువగా కారు అదుపు తప్పి బోల్తా పడడంతో కారులో ఉన్న ఉమాపతి(56) అక్కడికి అక్కడే మృతిచెందారు.పోలీసులు లకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు వారు అందించిన విరాలు ఇలా ఉన్నాయి.మృతుడు అనంతపురం నగరంలోని లక్ష్మన్న కుమారుడు ఉమాపతి వేణుగోపాల్‌నగర్‌లోని శ్రీ విద్యానికేతన్ సూల్క్ కరస్పాండెంట్ గా గుర్తించారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలు ఆత్మహత్య లేక ప్రమాదశాత్తువగా జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేయుచున్నారు.



ప్రమాదానికి గురైయిన కారు

స్పందన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించండి

-ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులు తోణం పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి ఎస్‌పి కార్యాలయం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 50 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భగా ఎస్‌పి మాట్లాడుతూ, పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదనాన్నరు. మునుపటికి భిన్నంగా ఈ సారి స్పందన కార్యక్రమం నందు ఎస్‌పి తెలుగులో అనర్ఘళంగామాట్లాడుతూ, సమస్యలు విన్న వించడానికి వచ్చిన వారు ఉత్సాహంతో తమ అనుభూతిని మీడియా ముందు వ్యస్తాం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి రామఖృష్ణాప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, ఆర్ఓ భాస్కర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల నుండిఫిర్యాదులుస్వీకరిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

భూసార పరీక్షల ఆధారంగా పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చు- ఏడిఏ క్రిష్ణయ్య

భూసార పరీక్షల కోసం మట్టిని సేకరించిన వ్యవసాయ శాఖ సిబ్బంది

బత్తలపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రైతులు తమ భూములలో మట్టిని భూసార పరీక్షలు చేయించుకుంటే అందుకు అనుగుణంగా పంటలు వేసుకొని పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవ చ్చునని ఏడిఏ క్రిష్ణయ్య అన్నారు. సోమవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో భూసార పరీక్షా, మట్టి నమూనాపై శిక్షణా కార్యక్రమాన్ని ఏఓ ఓబిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏడిఏ భూసార పరీక్ష నిర్వహణ ఎలా చేపట్టాలి, భూసార పరీక్షలు నిర్వహించడా నికి మట్టిని ఏవిధంగా సేకరించాలి, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు ఎలా వేసుకోవాలి, రైతులు పెట్టుబడి ఖర్చులను ఏవిధంగా తగ్గించుకోవాలి అనే విషయాలను తెలియజేశారు. ఏఓ మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ ద్వారా నేల సారవంతమైనదిగా చేసుకోవాలని రైతులకు వివరించారు. సూక్ష్మపోషకాల లోపాలను తెలుసుకుని సవరణ చేయవచ్చునని, సమస్యాత్మక భూమిని గుర్తించి సరిచేసుకోవడం వలన భూమి భౌతిక లక్షణాలు తెలుస్తాయని వివరించారు. అనంతరం రైతు షెాషవలి పొలంలో మట్టి నమూనా పరీక్షలు నిర్వహించి మట్టిని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జగదీష్, వీరాంజనేయులు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడు బుడ్డప్పనగర్‌కు చెందిన వాడు

బత్తలపల్లి, ఏప్రిల్ 17ప్రభాతవార్త : మండలంలోని ఎర్రాయిపల్లి గ్రామ సమీపంలోని హెచ్ఎల్సీ కెనాల్ వద్ద పొలాలలో పడేసిన గుర్తుతెలియని యువకుడిది అనంతపరం పట్టణంలోని బుడ్డప్పనర్ అని పోలీసులు తెలిపారు. సోమవారం బత్తలపల్లి ఎస్ఐ శ్రీహర్ష తెలిపిన వివరాల మేరకు బుడ్డప్పగనర్‌కు చెందిన హసన్ కుమారుడు షేక్ బాబాఫకృద్దీన్(35) ఫ్లవర్ డెకరేషన్ పని చేసుకునేవాడన్నారు. ఇతనికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు వున్నారన్నారు. అయితే మృతికి గతకారణాలను బందువులు తెలియ జేయలేదన్నారు. సోషల్ మీడియా, పత్రికలలో వచ్చిన ఫోటోలను బట్టి బత్తలపల్లి పోలీసులను వారు సంప్రదించి, మృతదేహాన్ని గుర్తించారన్నారు. స్నేహితులు, ఇతరుల ఫోన్‌నెంర్లు తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బందువులకు అప్పగించారు.

వై.రాంపురంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అరటితోట దగ్ధం

-750 చెట్లు పూర్తిగా దగ్ధం కావడంతో రూ.2లక్షల ఆస్థినష్టం

-మంటలు విస్తరించకుండా అదుపుచేసిన అగ్నిమాపకశాఖ

అరటి తోటలో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో సోమవారం మధ్యాన్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన కె.శివకుమార్ అరటితోట దగ్ధం అయింది. పొలం మీదుగా వెళ్లిన విద్యుత్ తీగల నుండి నిప్పురవ్వలు ఎగిరిపడటంతో తోటకు నిప్పంటుకొంది. దీంతో బాధిత రైతు విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ ఉరవకొండ అధికారులకు సమాచారం అందించగా అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య నేతృత్వంలో బృందం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలు విస్తరించకుండా అదుపుచేశారు. కాగా 3 ఎకరాల్లో సాగైన అరటితోటలో 1.2 ఎకరాల్లోని 750 చెట్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధం కావడంతో రైతుకు 2 లక్షల రూపాయల మేర ఆస్తినష్టం సంభవించిందని అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య తెలిపారు.

పావగడలో బిజేపి అభ్యర్థి కృష్ణానాయక్ గెలుపు ఖాయం-చంద్రశేఖర్



కృష్ణానాయక్‌ను సన్మానిస్తున్న చంద్రశేఖర్

మడకశిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త; కర్నాటక రాష్ట్రం టుమకూర్ జిల్లా పావగడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కృష్ణానాయక్ గెలుపు ఖాయమని బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సోమవారం పావగడలో ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణానాయక్‌ను కలసి శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తారని పార్టీ కార్యాలయంలో కృష్ణానాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డరంగేగౌడు, సీనియర్ నాయకులు కేఆర్‌వి,గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల కార్యదర్శి ప్రభు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈగా సుదర్శన్ యాదవ్ నియామకం

మండల హౌసింగ్ ఏఈగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సుదర్శన్ యాదవ్

గుడిబండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల హౌసింగ్ ఏఈగా సుదర్శన్ యాదవ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో గోరంట్ల వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈయన పదోన్నతిపై గుడిండ ఏఈగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహ నిర్మాణ శాఖలో లబ్దిదారులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

- మండల అధ్యక్షులు నాగరాజు

గుడిబండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండలంలోని మాజీమంత్రి ఏపిసిసిఅధ్యక్షులు రఘువీరారెడ్డి అభిమానులు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు మడకశిరలో నిర్వహించే ముఖ్యమైన సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఫార్టీ మండల అధ్యక్షుడు మందలపల్లి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న రఘువీరారెడ్డి అభిమానులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన అనుచరులకు మంగళవారం ఉదయం 10 గటలకు నీలకంఠ కోల్డ్ స్టోరేజ్‌లో సమావేశంలో ఏర్పాటు చేసి రానున్న ఎన్నికల్లో కార్యచరణ విషయమై చర్చ ఉంటుందని తెలిపారు. అలాగే కర్ణాటక ఎన్నికల్లో నీలకంఠాపురం రఘువీరారెడ్డిని బెంగుళూరు ఎన్నికల పరిశీలకుడుగా నియమితులైన సందర్భంగా అభినందన సభ ఉంటుందని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం బహుళజాతి కంపెనీలకు పెద్దపీట వేసింది

-ప్రచారభేరి యాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ప్రచార భేరిలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు ఎర్రతివాచి పరిచి పెద్దపీట వేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో ఈనెల 14వ తేదీ రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజు నుండి 30వ తేదీ వరకు సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ఉమ్మడిగా జరిగే ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం కూడేరు మండలంలోని అరవకూరు, కమ్మూరు గ్రామాల్లో ప్రచార యాత్ర కొనసాగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.జాఫర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా అధికారంలోకి రాకముందు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనాన్ని వెలికితీసి పేదలకు పంచుతామని చెప్పారని ఇప్పటివరకు ఒక్క రూపాయి నల్లధనానిన వెలికితీసింది లేదు పేదలకు పంచింది లేదని ఎద్దేవా చేశారు. అదాని, అంబానీలకు మాత్రమే అచ్చేదిన్ వచ్చిందని దేశ సంపద అంతా వారి చేతుల్లోనే ఉందన్నారు. మంచిరోజులు రాకపోతే నన్ను ఉరి తీయండి అని ప్రధానమంత్రి ఆనాడే అన్నారన్నారు. సంవత్సరానికి 9 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ ఇప్పుడు తొమ్మిది సంవత్సరాలైనా ఇంతవరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి వస్తుందన్నారు. సామాన్యులకు పేదలకు అండగా ఉండాల్సిందిపోయి వారిపైన భారాలు మోపుతున్నారని వాపోయారు. గ్యాస్ బండ మనకు గుదిబండగా మారిందని, నిత్యవసరాల సరుకుల ధరలు కొండెక్కి కూర్చున్నాయన్నారు. దళిత గిరిజన ప్రజల సంక్షేమానికి సామాజిక న్యాయానికి దూరమైపోయిందన్నారు. కులవిద్వేషాలు, పెత్తందారీ తనము మనవాద శక్తుల అండతో పెట్రేగిపోతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయని సి.జాఫర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వై.ఎల్.రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, కూడేరు మండల కార్యదర్శి నారాయణమ్మ, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, నాయకులు శ్రీరాములు, రమణప్ప, వెంకటేషశులు, నబీ, కాశీం, సీపీఎం కార్యవర్గ సభ్యులు బాలరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, మండల నాయకులు కరీం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావును కలిసిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా నూతన ఎస్పీ కె.శ్రీనివాసరావు లకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అనంతపురం రేంజ్ నూతన డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, ఎస్పీ కె.శ్రీనివాసరావును ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఐజీ, ఎస్పీ కార్యాలయాలకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకుగాను డీఐజీ, ఎస్పీలకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన డీఐజీ, ఎస్పీలతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలను చర్చించినట్లు తెలిసింది.

భూ వివాద కారకుడు డిఏఓ సస్పెండ్ చేయాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా - మద్దతిచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్ సంఘాలు

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేస్తున్న దశ్యం

పెనుకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : హై కోర్టు ఉత్తర్వులను తప్పుదోవ పట్టించి భూ వివాదానికి కారణమైన డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (డిఏఓ) నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలంటూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాల యంలో బాధితులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా

సబ్ కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న బాధితులు

బాధితులు ముస్రాఫ్, ముస్తాక్, ముక్రంలు మాట్లాడుతూ.. పెనుకొండ పట్టణంలో సర్వే నెంబర్ 453-1, 453-4, 451 సర్వే నెంబర్లు 6ఎకరాలు భూమి పూర్వీకుల నుంచి సంక్రమించిదన్నారు. కొందరు ఈ భూమిపై దొంగ పత్రాలు సృష్టించి కబ్జా చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. అప్పట్లో పెనుకొండ తహశీల్దారు విధులు నిర్వహించిన నాగరాజు హై కోర్టు ఉత్తర్వులను తప్పుదారి పట్టించి భూ వివాదానికి కారణమయ్యారని వారు ఆరోపించారు. తక్షణం నాగరాజును సస్పెండ్ చేయాలని ఆందోళన చేపట్టామని వారు వివరించారు. ఈ ఆందోళనకు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ మద్దతును తెలిపాయి. సబ్ కలెక్టర్ కార్తిక్‌కు వినతిపత్రం అందించారు. తక్షణమే కోళ్ల రామాంజి, వెంకటేష్, గిరి, పార్వతమ్మ వీరి నుంచి ప్రాణహాని ఉందని సబ్ కలెక్టర్‌కు భూ హక్కు దారులు వివరించారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ బైండోవర్ చేయాలని పోలీసులకు ఆదేశిస్తానని, భూ వివాదానికి కారణమైన తహశీల్దారు నాగరాజుపై చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భూమికి సంబంధించి రెవెన్యూ కోర్టులో జరుగుతున్న కేసును రెవెన్యూ చట్ట ప్రకారం పరిష్కరిస్తానని సబ్ కలెక్టర్ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, వెంకటరాముడు, నారాయణ, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేషులు, చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, వజ్రం నాగప్ప, మహబూబ్‌బాషా, రెడ్డప్పరెడ్డి, షరీఫ్, రాజురావు, మహేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

పదవి బాధ్యతలు స్వీకరించిన గుండుమల తిప్పేస్వామి

- భారీగా తరలి వెళ్లిన గుడిబండ తేదేపా నాయకులు



గుండుమల తిప్పేస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

గుడిబండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మడకశిర నియోజకవర్గ కేంద్రంలోని యాదవ కళ్యాణమండపంలో మడకశిర తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్‌గా గుండుమల తిప్పేస్వామి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశానికి గుడిబండ మండలం నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేసిన మడకశిర తేదేపా ఇన్‌చార్జ్ పదవిని గుండుమల తిప్పేస్వామికి తేదేపా అధిష్టానం అప్పగించిందని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షురాలు నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. అలాగే మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పార్థసారధిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మడకశిర నియోజకవర్గం తేదేపా కార్యకర్తల అభీష్టం మేరకు మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నాయకులు కొంకల్ కృష్ణమూర్తి, శ్రీనాథ్, బుదిపల్లి జయరాం, జమ్మలబండ రవి, దుర్గేష్, భోజరాజు, నజీర్; కిష్టప్ప, రాజేంద్ర, నాచేపల్లి గంగాధర్, బాదిపల్లెప్ప, భీమరాజు, శ్రీకాంత్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మానం వెంకటస్వామి

ఎమ్మెల్యే వెంకటరమణప్ప సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మానం వెంకటస్వామి

పావగడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రముఖ రాజకీయ నాయకులు, సమాజ సేవకుడు, పేద ప్రజల సమస్యల కోసం అహర్నిశలు శ్రమించే సీనియర్ జెడిఎస్ పార్టీ నాయకుడు మాన వెంకటస్వామి సోమవారం జేడిఎస్ పార్టీని విడిచి ఎమ్మెల్యే వెంకటరమణప్ప సమక్షంలో దాదాపు వెయ్యి మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయిరాం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మానం వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ.. జెడిఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత జెడిఎస్ పార్టీ అభ్యర్థి తిమ్మరాయప్ప దష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరించేవాడన్నారు. ప్రజా సమస్యలపై పట్టించుకోని పార్టీలో ఉండడం కంటే ప్రజలకు సాయం చేసే పార్టీలో చేరడం మంచిదని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి హెచ్‌వి.వెంకటేష్ విజయం కోసం అహర్నిశలు కృషి చేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణప్ప, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సుధేష్‌బాబు, శంకర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నా జీవితం ప్రజాసేవకే అంకితం : బిజెపి కృష్ణానాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణనాయక్

పావగడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పావగడ నియోజకవర్గంలో ప్రజాసేవకే అంకితం అవుతానని బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో నాకు ఒక అవకాశం ఇవ్వాలని, తాలూకా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ జెడిఎస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

బిజెపిలో ఒక సైనికుడిలా పని చేస్తా : డాక్టర్ చక్కెర రెడ్డి

బిజెపిలో చేరిన డాక్టర్ చక్కరరెడ్డి

పావగడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : నా ఊపిరి ఉన్నంత వరకు బిజెపిలోనే ఉంటానని పార్టీ మారనని బిజెపిలో ఒక సైనికుడిలా పని చేస్తానని డాక్టర్ చెక్కెర రెడ్డి తెలిపారు. సోమవారం పావగడ పట్టణంలో బిజెపి తాలూకా అధ్యక్షులు రవిశంకర్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని విడిచి బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి సిద్దాంతాలు గల పార్టీ అని దేశ భద్రత కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బిజెపి ఒక్కటేనని పేర్కొన్నారు. నాకు పార్టీలో ఏ పదవి వద్దని పదవి వ్యామోహం లేదన్నారు. అంతేకాక తన సంపాదనలో 10శాతం పార్టీకి ఫండ్‌గా అందిస్తానని నిద్రాహారాలు మాని బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. డా.జి.వెంకటరామయ్య మాట్లాడుతూ.. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. జెడిఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు కాంట్రాక్టర్లు కలిసి కమిషన్లను పంచుకున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెక్కరరెడ్డి దాదాపు వెయ్యి మంది అనుచరులతో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తాలూకా బిజెపి అధ్యక్షులు రవిశంకర్‌నాయక్, శ్రీరామ్‌గుప్తా, మాధవరెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణప్ప, నాగరత్నమ్మ, నూరు మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన హెడ్ కానిస్టేబుల్ గురికాల శివకుమార్

-రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు

ముస్లీంకు భోజనం వడ్డిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గురికాల శివప్రసాద్

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ గురికా ల శివప్రసాద్ సోమవా రం రాత్రి ముస్లీంకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షల్లో వున్న ముస్లీంలకు వెలి గొండ రోడ్డులోని స్థానిక జామియా మజీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్‌విందు ఇచ్చి ఆయనే స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా గురికాల శివప్రసాద్ మాట్లాడుతూ అల్లా దయతో అందరూ బాగుండాలని ముస్లీంలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మౌళిక వసతులు కల్పించాలని వినతి

అధికారులకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్ పరిధిలోని జెడ్‌వీరారెడ్డి కాలనీలో ప్రజల సౌకర్యానికి అనుగుణంగా మెరుగైన మౌళిక వసతులు కల్పించాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతవాసులు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో నీటి ఎద్దడిని నివారించాలని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ ఏర్పడి 15 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు కాలనీవాసులకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ ఆర్ఐ వెంకటరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రామకృష్ణ, జిల్లా సభ్యురాలు నిర్మల, మున్నీ, కవిత, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తికోటను పర్యాటకపరంగా అభివృద్ధి పరచాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : శతాబ్దాల చరిత్ర కలిగిన గుత్తికోటను పర్యాటక కేంద్రంగా ప్రకటించి అభివృద్ధి పనులు చేపట్టాలని గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి రాజ శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కోటపైకి రహదారి, రోప్‌వే ఏర్పాటు చేయాలని, పార్కులు, హరిత హోటళ్లు నిర్మించాలన్నారు. కోట ప్రాశస్త్యాన్ని తెలిపేలా గుత్తి, గుంతకల్లు రైల్వేస్టేషన్లలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని ఈ మేరకు తహశీల్దార్ మహబూబ్‌బాషకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాశీరావు, గురుశంకర్, కేశవ, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు. .

స్టిక్కర్లు అతికిస్తున్న సచివాలయ కన్వీనర్

అగళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్ పార్టీ నాయకులు మండలంలో విస్తృతంగా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇరిగేపల్లి, ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లడం, వైఎస్ఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరించడం, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను తెలియజేయడం, మిస్డ్ కాల్ ఇవ్వడంతోపాటు ముఖ్యమంత్రి జగన్ స్టిక్కర్‌ను కూడా ఇళ్లకు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లోకూడా వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వారు ఆకాంక్షించారుమీ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ శివన్న మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, రమేష్, లింగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జయచంద్రారెడ్డిని పరామర్శించిన ఎంఎల్ఏ

జయచంద్రారెడ్డిని పరామర్శిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలంలోని తంభాపురం పంచాయితీ సర్పంచు సానే జయచంద్రారడ్డిని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు. సర్పంచు సానే జయచంద్రారెడ్డి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చెవికింద గడ్డ వుండడంతో రూ. 6లక్షలు ఖర్చుచేసి ఆపరేషన్ చేయించుకుని గ్రామానికి విచ్చేసారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ సోమవారం గ్రామానికి చేరుకుని సర్పంచు ఆరోగ్య పరిస్థితిని, చికిత్స విదాన

మంచి కార్యకర్తను కోల్పోయాం

సిద్దప్ప భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న మాదినేని ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : టీడీపీ మంచి కార్యకర్తను కోల్పోయిందని కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కామక్కపల్లి గ్రామ తేదేపా కార్యకర్త కుమ్మర సిద్దప్ప ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమా మహేశ్వరనాయుడు సిద్దప్ప స్వగృహానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, పార్లమెంట్ కార్యదర్శి అండ్ క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి సత్తి, కామక్కపల్లి నాగరాజు, రూరల్ ప్రధాన కార్యదర్శి మల్లి, ఐటిడిపి మండల అధ్యక్షులు వర్లిరాజు, వడ్డెర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వడ్డే నాగరాజు, తిమ్మప్ప, మాజీ సర్పంచు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

సిద్దప్ప కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉమా

ప్రజల వద్దకే సంక్షేమఫలాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుంది

జగన్‌అన్నే మా నమ్మకం కార్యక్రం దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 17 ప్రభాత వార్త, : ప్రజల వద్దకే సంక్షేమఫలాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని పాల బండ్ల చంద్రశేకర్ అన్నారు. మండలంలోని పాలవెంకటాపురం పంఛాయితీలోని జింకలదొడ్డి,గొల్లలదొడ్డి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో బాగంగా ప్రజల ఇంటివద్దకువెళ్ళి గత ప్రభుత్వంకు వైసీపి ప్రభుత్వంకు గల తేడాను ప్రజలకు వివరించారు జగన్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమఫలాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూషప్ప,ఎంపిటీసి గృహసారదులు. సచివాలయ కన్వినర్‌లు సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

టిడిపి మాజీ శాసనసభ్యులకు సమస్యలపై వినతిపత్రం అందించిన ఉన్నం హనుమంతరాయ చౌదరి

టిడిపి మాజీ శాసనసభ్యులు తహశీల్దారుకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కుందుర్పి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, టీడీపీ నేతలు తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహశీల్దారు విజయ్‌కుమారికి అందజేశారు. టీడీపీ యువనేత డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు, బిటిపి ప్రాజెక్టుకు సంబంధిత కాలువ పనులను సంబంధించి భూ సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంత వరకు కాలువలకు భూ ములిచ్చిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదు. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుతుంది. కరిగానపల్లి గ్రామానికి తప్ప మిగతా గ్రామస్తులకుగాని భూములను నష్టపోయిన రైతులకుగాను ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం చెల్లించలేదు. పాత జీవో కొత్త జీవోగా ప్రచారం చేసుకుంటూ కంబదూరు మండలం నుంచి కళ్యాణదుర్గానికి మంత్రి కార్ల ర్యాలీ చేపట్టడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాయదుర్గానికి వచ్చినప్పుడు ఆరు నెలల్లో భూ సేకరణ కార్యక్రమం పూర్తి అవుతుందని రైతులందరికీ డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికారు. అయితే ఐదు బడ్జెట్‌లో పూర్తయిన ఒక్క రూపాయి కూడా హంద్రీనీవా కాలువకు కేటాయించకపోవడం చాలా దుర్దిష్టకం, ఉషాశ్రీ చరణ్ మంత్రిగా ఉండి కూడా ఏమిచర్యలు తీసుకున్నారు. అర్థంకావట్లేదు..? ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దారుకి వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆర్.జి.శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, కళ్యాణదుర్గం మండల కన్వినర్ గోళ్ల వెంకటేషులు, మాజీ జడ్పిటిసి మల్లికార్జున, మాజీ జడ్పిటిసి మ ల్లికార్జున, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మ ఆజీ సర్పంచు తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి ఈరన్న, మాజీ సర్పంచు యర్రగుంట ఈరన్న, బసాపురం ఎంపిటిసి శ్రీనివాసులు, తుమ్ముకుంట మాజీ ఎంపిటిసి రవి, మాజీ ఎంపిటిసి నాగేంద్ర, మల్లపల్లి నారాయణ, తెలుగు యువత కార్యదర్శి రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, తెలుగు యూత్ నాయకులు సత్తి, మల్లికార్జున తాహీర్‌బాషా, శ్రీనివాసులు, దిలీప్, దోకే రాజన్న, వడ్డేపాళ్యం వీరాంజి, రామకృష్ణ, గంగాధర, జగ్గు, తెనగల్లు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

సంక్షేమ పథకాలను గురించి మాట్లాడుతున్న సర్పంచు సాలీబాయి

బెలుగుప్ప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని తాండాలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచు సాలీబాయి, ఎంపిటిసి శకుంతలబాయి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బెలుగుప్ప తాండాలో ఇంటింటికీ వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ది పొందుతున్న విధానాన్ని తెలుసుకుని, లేని యెడల వాలెంటీర్లకు తెలియజేశారు. అందులో భాగంగా ప్రతి ఇంటికీ జగనన్న స్టిక్కర్‌ను అతికించి ఏమైనా సమస్యలు ఉంటే వాలెంటీర్లకు తెలియజేయాలని, వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కరుణాకర్, శీనానాయక్, తిప్పేస్వామినాయక్, శంకర్‌నాయక్, గ్యాంగేనాయక్, సుంక్లానాయక్, అధిక సంఖ్యలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : లేపాక్షి మండలంలోని గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని ఎఇ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. 220 కెవి కొత్త లైన్ ఈదుల ఓబులాపురం నుండి గొల్లాపురం వెళ్లు లైనును లాగుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం మంగళవారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు శిరివరం సబ్‌స్టేషన్ పరిధిలోని శిరివరం ఫీడర్‌లోని శిరివరం, మనేపల్లి గ్రామాలకు మరియు తిరుమలదేవరపల్లి ఫీడర్‌లోని కోడిపల్లి, విభూతిపల్లి, నాగేపల్లి, తిరుమలదేరపల్లి, ఎస్.కొత్తపల్లి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఇ కోరారు.

కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్ల ప్రారంభం

లేపాక్షి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : లేపాక్షి కస్తూరిబా బాలికల విద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈ నెల 20వతేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఒ నీలిమ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద, అనాథ, సింగిల్ పేరెంట్, డ్రాప్ అవుట్, మైగ్రేషన్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావునా విద్యార్థులు ఆధార్‌కార్డు, రేషన్‌కారు , పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు 2, కులధృవీకరణపత్రం, పూర్వపు పాఠశాల స్టడీసర్టిఫికెట్, తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తల్లిదండ్రులేని వారు సంరక్షకుల ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చేసుకోవాలని కోరారు. ఖాళీలు 6వ తరగతి 40, 9వ తరగతి 2, ఇంటర్మీడియట్ బైపిసి 40 సీట్లు వున్నాయని తెలిపారు.

పనులు కల్పిస్తాం.. పనులకు రండి.. - ఎంపిడిఓ, ఏపిఓ

కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడీఓ

అగళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని గాయత్రి కాలనీ, హెచ్‌డి హళ్లి పంచాయితీలో ఉపాధి హామీ పనులపై ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏపీఓ శివన్న, టిఎ గిరీష్‌లు కూలీలకు అవగాహన కల్పించారు. పనులు కల్పిస్తాం కూలీ పనులకు రండి అని కూలీలతో వివరించి చెబుతున్నారు. ప్రస్తుతం కూలీకి రోజుకు 257 రూపాయలు ఇస్తున్నారని, వేసవి సందర్భంగా కూలీలకు ఈ కూలీ ధరను 257 రూపాయల నుంచి రోజుకు 275 రూపాయలకు పెంచినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పొలాల్లో మట్టి పనులు చేసుకోవాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో ఎండల దృష్ట్యాపనులు చేసుకుంటే బాగుంటుందని కూలీలకు అవగాహన కల్పించారు.

భారీ రోడ్‌షోతో గాలి లక్ష్మిఅరుణ నామినేషన్

భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేయడానికి వస్తున్న కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ

బళ్లారి, ఏప్రిల్17, ప్రభాతవార్త ; బళ్లారి సిటీ క్షేత్రం కళ్యాణరాజ్య ప్రగతిపార్టీ (కేఆర్‌పీపీ) అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ వేలాది మంది అభిమానులు, మద్దతుదారులు, కార్యకర్తలతో భారీ ఊరేగింపు ద్వారా మహానగరపాలికె కార్యాలయం వరకు రోడ్‌షోతో వచ్చి ఎన్నికల అధికారికి సోమవారంనాడు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంలో కూతురు బ్రహ్మిణి, అల్లుడు రాజీవ్, తండ్రి పరమేశ్వర్‌రెడ్డి, తల్లి నాగలక్ష్మిలు ఉన్నారు. పదిహేను రోజులుగా నగరంలో వివిధ వార్డుల్లో మెరుపు సంచారం జరిపి పార్టీ చిహ్నం ఫుడ్‌బాల్ చేతపట్టుకొని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ప్రజల్ని ఆకట్టుకున్న గాలి లక్ష్మిఅరుణ సోమవారంనాడు జరిపిన భారీ శక్తి ప్రదర్శన జిల్లా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. తొలుత స్థానిక వీరన్నగౌడ కాలనీలోని తన నివాసం వద్ద ఉన్న గ్లాస్‌హౌస్ కార్యాలయం నుంచి టాపులేని వాహనంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో, పార్టీకి మద్దతు తెలిపిన నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన వందలాది మంది కార్యకర్తలతో ఊరేగింపుగా బయలుదేరారు. నగర ప్రజల ఆరాధ్యదైవం శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి తిరిగి రోడ్‌షోలో పాల్గొని మహానగరపాలికె కార్యాలయానికి చేరుకుంది. కేఆర్‌పీపీ జిల్లా అధ్యక్షుడు గోనాళ్ రాజశేఖర్‌గౌడ, మాజీ మేయర్ గుర్రం వెంకటరమణ, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హంపీ రమణ, పర్వీన్‌భానులతో కలిసి నామినేషన్ దాఖలు చేసేందుకు మహానగరపాలికె కార్యాలయంలోకి వెళ్లారు. ఎన్నికల అధికారి రుద్రేష్‌కు తన నామినేషన్ పత్రాలను ఆమె అందజేశారు. మహిళలు లక్ష్మిఅరుణకు మద్దతుగా పార్టీ చిహ్నం ఫుడ్‌బాళ్లు చేతబట్టి పార్టీ పతాకం పసుపు రంగు టోపీలు ధరించి జెండాలు చేతబట్టి లక్ష్మిఅరుణ ముఖచిత్రం గల చేతి కటౌట్‌లు పట్టుకొని నగరంలోని ప్రముఖ రోడ్లపై ఊరేగింపుగా రావడంతో నగరంలో ట్రాఫిక్ స్తంభించింది. కొన్నిచోట్ల ట్రాఫిక్‌ను పోలీస్ యంత్రాంగం మళ్లించడంతో వాహనదారులు ఇక్కట్లకు గురయ్యారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ

డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆశావర్కర్ల దర్నా

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని శ్రీసత్యసాయి జిల్లా ఆశా వర్కర్లు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 16 సంవత్సరాల క్రితం ఎటువంటి చదువు, నిబంధనలు లేకుండా ఆశా వర్కర్లను నియమించారని, కానీ,ఇప్పుడు చదువు లేదని ఈ ఉద్యోగం చేయలేనని మీ స్వతహాగా లెటర్‌రాసి ఇవ్వాలని, స్థానిక మెడికల్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు రోజూ వారీగా ఆశా వర్కర్లను వేదిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఆశాలకు సంబంధం లేని ఏ ఇతర ఆన్‌లైన్ పనులు చేయించరాదని, అధికారుల వేదింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని, ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించికనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఆశావర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, అర్హులైన వారికి ఎఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని, అనారోగ్యం, అత్యవసర సందర్భాల్లో సెలవులు, అనుమతులు మంజూరు చేయాలని, జిల్లా అంతటా ఒకే విధమైన రిజిస్టర్‌ను అమలు చేసి, రిజిస్టర్లను డిపార్ట్‌మెంట్ వారే అందించాని, జడిహెచ్‌సి, సిహెచ్‌సిల కేసలు తీసుకెళుతున్న సందర్భంగా రెస్ట్‌రూంలనుకల్పించాలని, మరణించిన ఆవావర్కర్ల స్థానంలో వారి కుటుంబాల్లో ఆర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలని, అధికారులు,ఆ శా యూనియన్ నాయకులతో జిల్లాలో జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బి.సాంబశివ, అధ్యక్షులు త్రివేణి, ప్రధాన కార్యదర్శి ఎన్.సౌభాగ్య, కోశాధికారి అనూష, జిల్లాలోని ఆశావర్కర్లు, సిఐటియు నాయకులు బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

వైఎస్ఆర్ యంత్ర సేవా కేంద్రాలకు ట్రాక్టర్లు పంపిణీ



ట్రాక్టర్, పరికరాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : వైఎస్ఆర్ యంత్ర సేవా కేంద్రాలకు ట్రాక్టర్, పరికరాలను సోమవారం పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. వీటి విలువ దాదాపు 21,04000 అని తెలిపారు. ఈ యంత్ర పరికరాలను, ట్రాక్టర్‌ను మండలంలోని ఇరిగేపల్లి, ఇనగలూరు, రావుడి, రైతు భరోసా కేంద్రంలో ఈ యంత్ర పరికరాలను పంపిణీ చేసి అక్కడ ఉంచనున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ యంత్ర పరికరాలను ప్రభుత్వం 40 శాతం సబ్సిడితో అందజేసిందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరకే ఈ యంత్రాల ద్వారా వ్యయసాయ పనులను చేయాలని తెలిపారు. రైతులకు సేవ చేయడానికే వీటిని ఉపయోగిస్తారని తెలిపారు. సిహెచ్‌సి గ్రూపులో రైతులు సభ్యులుగా ఉండి ఆర్‌బికె అధికారులతో సంప్రదించి మిగిలిన రైతు భరోసా కేంద్రాల వారు కూడా ఏప్రిల్ 20 లోగా ట్రాక్టర్, పరికరాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఓ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా ఆర్‌బికె పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ నెల 18నుండి ఐదవ విడత ఆధార్ నమోదు కేంద్రాలు

బత్తలపల్లి, ఏప్రిల్ 17 భ్రాతవార్త

మండలంలో ఈ నెల 18వ తేదీ నుండి ఐదవ విడత ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీదేవి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 18నుండి నిర్వహించే ఆధార్ నమోదు కేంద్రాలలో 5నుండి 15 సంత్సరాల వయస్సుగల పిల్లలు ఆధార్ అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ నెల 18న పోట్లమర్రి, సంజీవపురం, రామాపురం సచివాలయంలోనూ. 19న మాల్యవంతం, డి.చెర్లోపల్లి, ఈదుల ముష్టూరు సచివాలయంలోనూ. 20న మాల్యవంతం, దంపెట్ల, ఈదుల ముష్టూరు సచివాలయాలలో ఉదయం 9గంటల నుండి ఆధార్ నమోదు, అప్‌డేట్ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సతద్వినియోగం చేసుకోవాలన్నారు.

అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దు..!

- రాకెట్ల, రేణిమాకులపల్లి పాఠశాలలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాలు

రాకెట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అత్యవసరం అయితే తప్ప అనవరంగా ఎండలో తిరగవద్దని తద్వారా వడదెబ్బ బారిన పడాల్సి వస్తుందని రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. యండి.షఫీ, సీహెచ్ ఓ నాగరంగయ్య, పి.కౌకుంట్ల పీహెచ్ సీ హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ పేర్కొన్నారు. ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్‌నాయక్, డాక్టర్ అనికేత్, డాక్టర్ చందనల పర్యవేక్షణలో సోమవారం మండల పరిధిలోని రాకెట్ల, రేణిమాకులపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఎడదెబ్బపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తరచుగా చల్లటి మజ్జిగ, ఇంట్లో తయారు చేసుకునే పండ్ల రసాన్ని తాగాలని, కృత్రిమమైన కూల్‌డ్రింక్స్ తాగవద్దన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ, వైస్సార్ హెల్త్ క్లీనిక్‌లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని ఏఎన్ఎంలు లేదా ఆశ కార్యకర్త వీటిని అందజేస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంట్లోనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసుకునే విధానాన్ని తెలియజేశారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారిని నీడ ప్రదేశానికి తరలించి గాలి ఆడేటట్టు చూసుకోవడం శరీరమంతా చల్లటి బట్టతో తుడవటం వంటి ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి, పాఠశాల హెడ్ మాస్టర్ సరిత, ఉపాధ్యాయులు తిరుమలేష్, సీఓ భగవాన్‌దాస్, ఏఎన్ఎం పద్మావతి, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ, ఆరోగ్య సహాయకులు నాగరాజు, ఏఎన్ఎం నాగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక పాల్గొన్నారు.

రేణిమాకుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పి.కౌకుంట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ..!

-విపత్తు నివారణ అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య

ఉరవకొండ, ఏప్రిల్ 17 ప్రభాత వార్త : అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ సాధ్యమని విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య అన్నారు. ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అగ్నిప్రమాద నివారణ దినోత్సవంను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య మాట్లాడుతూ గ్యాస్ సిలెండర్, విద్యుత్ ప్రమాదాలు జరినపుడు వాటిని నివారించడానికి వినియోగించే వివిధ యంత్ర పరికరాలను ప్రదర్శించి వినియోగ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

కాంగ్రెస్ రెబల్‌గా పోటీ చేస్తా....

మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్

బళ్లారి, ఏప్రిల్17, ప్రభాతవార్త ; బళ్లారి మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్ సోమవారంనాడు నగరంలో ప్రత్య క్ష్యమయ్యారు. నగరక్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థిగా నారా భరత్‌రెడ్డి పేరును ప్రకటించిన తర్వాత బళ్లారిలో సోమవారంనాడు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 2018 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన తనకు ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్‌కై ముమ్మర ప్రయత్నాలు చేసినా టికెట్ ఇవ్వకపోవడం పట్ల స్పష్టమైన కారణం హైకమార్ నేతలు చెప్పలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పెద్దలు చివరివరకు తనకు టికెట్ ఇస్తున్నట్లు భరోసా ఇచ్చారని, చివరికి నారా భరత్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారని, దీంతో తనకు పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు పట్ల అసహనం ఉన్నదని, తన మద్దతుదారుల అభీష్టం మేరకు ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వెళ్లి బళ్లారి క్షేత్రం వాస్తవ అంశాలను ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు వివరించినట్లు కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్, మాజీ సీఎం సిద్దరామయ్యలను కలిసేందుకు విస్తృతంగా ప్రయత్నాలు జరిపినా సఫలంకాలేదని తెలిపిన ఆయన, కూడ్లిగి బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న ఎన్.వై.గోపాలక్రిష్ణకు, విజయనగర మాజీ ఎమ్మెల్యే గవియప్పలకు టికెట్ ఇచ్చారు. కలఘటకిలో 25 వేల ఓట్లతో ఓడిన సంతోష్‌లాడ్‌కు టికెట్ ఇచ్చారు. ఒకరోజు ముందు పార్టీకి రాజీనామా చేసిన బీజేపీ వారికి కాంగ్రెస్ టికెట్లు ఇచ్చారు. ఇది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని, కాంగ్రెస్‌లో ముందు ఎటువంటి దుష్పరిణామాలకు దారి తీస్తుందో చూడాలని చెప్పారు. బళ్లారి కాంగ్రెస్ టికెట్‌ను నారా భరత్‌రెడ్డికి ఏ అంశాలపై టికెట్ ఇచ్చారో తనకు చెప్పాలని ప్రశ్నించారు. బళ్లారి సిటీ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ చేజిక్కించుకోవడానికి తాను ముఖ్యపాత్ర పోషించినట్లు తెలిపిన ఆయన, ఈనెల 19, 20వ తేదీల్లో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసే విషయమై యోచిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిందని, నేటి నుంచి ఎన్నికలు ముగిసేవరకు నల్ల దుస్తులు ధరించి ఉంటానని చెప్పారు. ఈ సందర్భంలో అనిల్‌లాడ్ మద్దతుదారులు హర్షద్‌గని, మల్లికార్జున, కిరణ్, దాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా A.IMRAN S/o A.MOHAMMED RAZA, H.No.5-248, ALLABHAKASH STREET, TADIPATRI, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లెమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రిం

కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు.. యూనిఫాం విక్రయాన్ని అరికట్టాలి
- ఏఐఎస్ఏ నాయకులు జాయింట్ కలెక్టర్‌కు వినతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు, యూనిఫాం విక్రయాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని ఏఐఎస్ఏ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా జిల్లాప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, ఉపాధ్యక్షులు ప్రతిభ భారతి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఇంకా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమానులు ఇంటింటికీ తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ఇప్పుడు మీ పిల్లను చేరిస్తే తక్కువ ఫీజు అని చెప్పి అడ్వాన్సులు కట్టించుకుని ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన పుస్తకాలు, యూనిఫాం లోపైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో విచ్చల విడి గా వ్యాపారం కొనసాగుతోంది. కార్పోరేట్, ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులపైన, కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోషియేషన్ ఎఐఎస్ఎ తరుపున కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నగర కార్యదర్శి పవన్ కళ్యాణ్, నగర మహిళా నాయకురాలు బాల, నగర నాయకులు మోనా, రవి, హరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఏ నాయకులు

దళితులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి
- విహెచ్‌పిఎస్ రాష్ట్రకార్యదర్శి పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఇప్పుడు బ్రిటీష్ పాన లేదు.. ప్రజాస్వామ్య దేశం మనది. పాలకులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించే హక్కు ఈ దేశంలో ప్రతి పౌరుడికి ఉండగా ప్రశ్నించిన పాపానికి పోలీసులు దళిత యువకులను చితకబాదారు. ఇది దారుణమని విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన సంఘటనపై మండి పడ్డారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజాంయగం పునాదులపై దేశ పాలన జరుగుతుందని అన్నారు. అలాంటి రాజాంయగ నిర్మాత అంబేద్కర్ బ్యానర్లను బాధ్యతా రహితంగా పోలీసులు తొలగించడం బాదాకరమన్నారు. అయితే వాటిని తొలగించరాదని అభ్యంతరం వ్యక్తం చేసిన దళిత యువకునిపై పోలీసులు దాడులు చేయడం చితక బాదడం పాశవిక చర్యగా ఆయన అభిప్రాయ పడ్డారు. బాధిత యువకులపై కేసులు నమోదు చేసినట్లు తెలిసిందని, తక్షణమే ఇలాంటి తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు బాధ్యులైన ఎస్ఐ వారి సిబ్బందిని విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నతోపాటు ఎంఆర్‌పి ఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, జిల్లా నాయకులు శ్రీరాములు, విహెచ్‌పిఎస్ నాయకులు కృష్ణమూర్తి దళిత సంఘం నాయకులు ఆంజినేయులు, సిద్దప్ప, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు స్మశాన వాటికను కేటాయించండి
- తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయనాయుడు

రాప్తాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ముస్లిం మైనారిటీలకు స్మశాన వాటికను కేటాయించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయనాయుడు కోరారు. ఈ సందర్భంగా సోమవారం స్పందన కార్యక్రమంలో అర్జీని అందజేశారు. రాప్తాడు మండల పరిధిలో ప్రసన్నాయనపల్లి పంచాయితీలో చాలా కాలంగా ముస్లిం మైనార్టీలు దాదాపు 400 కుటుంబాలు పైచిలుకు ఉన్నాయని అయితే వీరి కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే దాదాపు ఐదు కిలోమీటర్ల పైచిలుకు తీసుకుని వెళ్లాలని అందుకు ముస్లింలుచాలా ఇబ్బంది పడుతున్నారని వారికి స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయనాయుడు స్పందన కార్యక్రమంలో ఆర్జికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా ముస్లిం మైనార్టీలు ఈ పంచాయి తీలో ఉన్నారని అయితే వారిని కేవలం ఓట్లకు మాత్రమే పరిమితం చేస్తున్నారని వారికి నాలుగు ఆమటలు చెప్పి వారితో ఓట్లు వేయించుకుని గెలవడమే తప్ప వారు పడే ఇబ్బందులను ఏ ఒక్క నాయకుడు కూడా పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాప్తాడు మండల మైనార్టీ అధ్యక్షులు మహబూబ్‌బాషా, సాయి, షేక్ బాషా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇన్‌స్టో పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని స్థానిక ఆదిమూర్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల 9వ బ్రాంచి విద్యార్థులు ఇన్‌స్టో పరీక్షలలో తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి చైతన్య పాఠశాలల అధినేత ఎజిఎం సుబ్బారెడ్డి హాజరై పోటీ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను మెడల్స్‌ను ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. తమ చదువుతోపాటు పోటీ పరీక్షలలో కూడా అందరూ విద్యార్థులు పాల్గొనాలని తెలియజేశారు. అనంతరం ధరణి బాలాకు ఫింగర్స్ మోట్ 3వ బహుమతి, ముస్కాన్‌కు ఎస్10 హెడ్ సెట్ 5వ బహుమతిని తారక్, లాస్యకు విఎ ఆర్‌టి కిట్స్ రెండు ప్రత్యేక బహుమతులను 34 మంది విద్యార్థులకు కనసో లేషన్ బహుమతులను 43 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను వీటితో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమలేశు, అకాడమిక్ డీన్ గంగాధర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ చంద్రకళ, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆదినారాయణను ఘనంగా సన్మానించిన దండు శ్రీనివాసులు
- టిడిపిలో బిసిల పాత్ర కీలకం - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఇటీవల తెలుగు దేశం పార్టీ అనుబంధ కమిటీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంపికైన ఎం.ఆదినారాయణను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో బిసిలకు ప్రత్యేక స్థానం ఉందని బిసిలకు అధికప్రాధాన్యత కల్పించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ.. తెలుగుదేశంలో పార్టీలో కష్టపడి నపి చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి తనే ఒక ఉదాహరణ అని, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ఏ బాధ్యత అప్పచెప్పినా చేస్తానని, తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, పార్లమెంట్ కార్యదర్శి అనంతనేని చౌదరి, బండి పరుశురామ్, బెస్త నారాయణ స్వామి, కాయల సురేష్, దేరంగుల శంకరయ్య, మహ్మద్‌గౌస్, గడ్డం నారాయణ, జడేజా, రాజాబాబు, నల్లప్ప, రంగస్వామి, పవన్, దండు రాజేష్, సతీష్ రాయల్, దండు ప్రకాష్, మసూ ద్‌వలి, తరిమెల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, జంగం శెట్టి నవీన్, లక్ష్మినారాయణ, బాలముని తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణను సన్మానిస్తున్న దండు శ్రీనివాసులు

టీడీపీ బలోపేతానికి కృషి చేస్తా - రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి ఎం.ఆదినారాయణ

శింగనమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపి కైన ఆదినారాయణ సోమవారం టీడీపీలోని ముఖ్య నాయకులను కలిశారు. నియోజ కవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్పను కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ బిసిలకు పెద్ద పీట వేస్తోం దని, తెలు గుదేశం పార్టీ బలోపేతానికి ఏ బాధ్యత అప్పగించినా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు పార్లమెంట్ కార్యదర్శి అనంతనేని చౌదరి, అధికార ప్రతినిధి బండి పరుశురామ్, బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కాయలసురేష్, దేరంగుల శంకరయ్య, మహ్మద్‌గౌష్, గడ్డం నారాయణ, జడేజా, రాజాబాబు, నల్లప్ప, రంగస్వామి, పవన్, దండు రాజేష్, సతీష్‌రాయల్, దండు ప్రకాష్, మసూద్ వలి, తరిమెల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, నవీన్, లక్ష్మినారాయణ, బాల ముని, ఎం.రవి, పోతులయ్య, శివ, రాజపుల్లయ్య, సుధాకర్ నాయుడు, సర్పయాజ్, మహ్మద్, సోము తదితరులు పాల్గొన్నారు.

ముంటిమడుగు కేశవరెడ్డికి పూలబొకేను అందిస్తున్న దృశ్యం

ఆలం నరసనాయుడుని కలిసిన ఆదినారాయణ

రెండవరోజు.. అధికారిక విద్య లేక సాధారణ ఉపాధిలో లేని యువత అనే అంశంపైన సర్వే
రెండవ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతపురంలోగల ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరు రసూల్ ఆధ్వర్యంలో బుక్కరాయ సముద్రం మండలం వెంకటాపురం హై స్కూల్ దయ్యాలకుంటపల్లి గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిభిరంలో భాగంగా రెండవ రోజున ఉదయం యోగ నిర్వహించడం జరిగింది. అనంతరం నేషనల్ సర్వీస్ స్కీం వారి ఆదేశాను సారంగా అధికారిక విద్య లేక సాధారణ ఉపాధిలో లేని యువత అనే అంశంపైన సర్వే నిర్వహించారు. ఇందులో వివిధ ఆదాయ మార్గాలు, వివిధ వయస్సు, విద్య, ఉద్యోగం యొక్క స్థాయి, చదువును మధ్యలో వదిలివేసిన (ప్రాథమిక, కళాశాల విద్య)కు వివిధ కారణాలను విశ్లేషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్, ముని, నికిత, ప్రత్యూష, వందన, భవ్యశ్రీ, మైత్రి, అభి, ప్రవంతి, జ్ఞానేష్, సాంబ, సుష్మ, బాబు, నారాయణ స్వామి, భార్గవ్, మునీశ్వర్, శివ తదితర ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ పాల్గొన్నారు.

సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వరా..?
- రాష్ట్ర అధ్యక్షులు స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఎస్కేయూ, జెఎన్‌టియు పరిధిలో విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్‌టీ చింగ్ ఉద్యోగులకు మార్చి నెల జీతం ఇవ్వకుండా యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీతాలు అందకపోవడం వల్ల కుటుంబ పోషణ, పిల్లల చదువులు, బ్యాంకు నెలవారీ కంతులు కట్టకపోవడం, వడ్డీలు పెరగడం వంటి సమస్యలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నట్లు యూనివర్సిటీ ఉద్యోగులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఇప్పటికైనా ఎస్కేయూ, జెఎన్‌టియు అధికారులు నిర్లక్ష్యం వీడి యూనివర్సిటీ ఫండ్ నుంచి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఓటుతో బుద్ధి చెబుదాం - 23వ డివిజన్‌లో టిడిపి శ్రేణులు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఓటుతోనే వైసీపీకి బుద్ధి చెప్తామని 23వ డివిజన్ ప్రజలు పేర్కొన్నారు. సోమవారం మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ మార్కెట్ మహేష్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, వైసీపీకి ఓటు వేసి మోసపోయామని, ఒక్క అవకాశం అని ఛాన్స్ ఇస్తే, మొత్తం ధరలు పెంచేసి బతకడమే భారం చేశారని వాపోయారు. ఓటుకు ఐదు వేల రూపాయలు ఇచ్చిన తీసుకుని తెలుగు దేశం పార్టీకి ఓటు వేస్తామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ కార్పోరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

పది పరీక్ష మూల్యాంకనానికి సర్వం సిద్ధం
- నూతన జిల్లా స్పాట్ వ్యాల్యూషన్ కేంద్రంగా కొత్తచెరువు
- 1100 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్స్, 300 మందిహెల్ప్‌ర్లు

కొత్తచెరువు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు నూతన శ్రీ సత్యసాయి జిల్లా ఆవిర్భావం అనంతరం మొట్టమొదటి సారిగా కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా నందు 10 పరీక్షా సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 19 నుండి 26 వరకు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు ఈ మూల్యాంకనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందు కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో 1100 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లను, వారికి సహాయకులుగా 300 మంది అదనపు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ మూల్యాకనం నిర్వహించే సమయంలో వ్యాల్యూషన్ చేసే ఎగ్జామినర్లకు మౌళిక సదుపాయాలైన త్రాగునీరు, వెలుతురు ఉన్న గదులు, ఫ్యాన్, నిరంతర విద్యుత్ సౌకర్యం, మంచినీరు, విశాలమైన కాంపౌండ్, పాఠశాలలోపే క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మూల్యాకనం జరిగే సమయంలో స్పాట్ క్యాంప్ ఆఫీసర్‌గా డిఇఓ ఉంటారని,డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్‌గా ఇద్దరు పెనుకొండ డివైఇఓ రంగస్వామి, పెనుకొండ డివైఇఓ రంగస్వామి, జిల్లా పరిక్షల సహాయ సంచాలకులు ఎడి నాగరాజులు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్, డీకోడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎగ్జామ్ ఆఫీసర్స్, చీఫ్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంట్ ఆఫీ సర్లను నియమించారు. అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు ఒకోక్క రోజుకు 40 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయవలసి ఉంటుందని, లేదంటే ఎఇ మూల్యాంకనం చేసిన జవాబు పత్రాలలోని మార్పులను స్పెషల్ అసిస్టెంట్ ఆఫీసర్ కౌంట్ చేయడం జరుగుతుందన్నారు.చీఫ్ ఎగ్జామినర్స్ ఎఇలు మూల్యాంకనం చేసిన పేపర్లను కనీసం 20 వరకు సరిచూడాల్సి ఉంటుందన్నారు. సిఇలు కనీసం 60 పేపర్లు చూడాల్సి ఉంటుందన్నారు. అసిస్టెంట్‌క్యాంప్ ఆఫీసర్లు ఎఇలు మూల్యాంకనం చేసిన రెండు పేపర్లను సరిచూడాల్సి ఉంటుందన్నారు. డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ ఒక రోజుకు కనీసం 45 పేపర్లను, క్యాంప్ ఫోసర్ 20 పేపర్లను వెరిఫై చేయాల్సిందిగా సిఎస్ఇ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

పది పరీక్ష మూల్యాంకణం జరిగే జడ్పి బాలుర ఉన్నత పాఠశాల

రేపటి నుంచి పది మూల్యాంకనం ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా విద్యాశాఖ
- అనంతపురం డీఈఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ -2023నకు సంబంధించినటువంటి మూల్యాంకనం ప్రక్రియ ఈ నెల 19వ తేది నుంచి ప్రారంభమవుతుందని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధిఆకరి ఎం.సాయిరామ్, ఏసి గోవింద నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరుణంలో ప్రతి ఉపాధ్యాయుడు ఎవరైఉతే పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కొరకు నియమించబడ్డారో వారందరూ కూడా తమ విధులకు ఎటువంటి మినహాయింపులు లేకుండా హాజరు కావాలన్నారు. దీని కొరకు ఉపాధ్యాయులను సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిం దన్నారు. తెలుగు 139, హిందీ 115, ఇంగ్లీష్ 251, గణితం 145, ఫిజికల్ సైన్స్ 145, బయాలజికల్స్ సైన్స్ 145, సోషల్ స్టడీస్ 101, సాంస్కృతం 10, ఒకేషనల్ విద్య 5, స్పెషల్ అసిస్టెంట్స్ 240 మందిని నియమించడం జరిగిందన్నారు. ఎవరైతే మూల్యాంకనం విధుల కోసం నియమించబడ్డారో వారందరూ కూడా 19వ తారీఖు ఉదయం 8:30 గంటలకు అనంతపురం లోని కెఎస్ఆర్ గర్ల్స్ గవర్నమెంట్ హై స్కూల్‌లో రిపోర్ట్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కొరకు నియమించబడ్డ ప్రతి ఉపాధ్యాయుడు ఎటువంటి మినహాయింపులు లేకుండా మూల్యాంకనం విధులకు హాజరు కావాలన్నారు.

దోన రామేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు

శింగనమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో వెలిసిన దోన రామేశ్వ రస్వామి కి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషే కం, రుద్రాభిషేకం, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తాదు లకు తీర్థప్రసాదాలు అందించారు.

ప్రత్యేక అలంకరణలో దోన రామేశ్వరస్వామి

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ బాధ్యత.
కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ ముఖ్య బాధ్యతాని కట్టకిం దపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం అనంత రూరల్ మండలంలోని కట్టకిందపల్లి పంచాయితీలో దోమల నివారణ కోసం పాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కట్టకిందపల్లి పంచాయితీలో నివాసించే ప్రజలు డెంగ్యూ, మలేరియా, ట్రైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య రక్షనే తమ బాధ్యత అనే సంకల్పంతో గ్రామ ప్రజలకు దోమలు కుట్టకుండా దొమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వహించడం జరిగిం దన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాగింగ్ చేయిస్తున్న సర్పంచ్ బొనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి

శ్రీ చైతన్యలో ఐఎస్‌టిఎస్‌ఓ ప్రైసెస్ డిస్ట్రిబ్యూషన్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

స్థానిక రుద్రంపేటలోని శ్రీ చైతన్య స్కూల్, ఏటిపి-10 బ్రాంచ్‌లో ఐఎస్‌టిఎస్‌ఓ ప్రైసెస్ పంపిణీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిజగా విచ్చేఇసన అనంతపురం జిల్లా ఏజీఎం సుబ్బారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బంగారు పతకాలను, మెరిట్ సర్టిఫికెట్స్ బహుకరించి ఐఎన్‌టి ఎస్ఓ గురించి విద్యార్థిని విద్యార్థు లకు క్లుప్తంగా తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నోన్నో మన మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఉపయోగపడేలా దోహదపడుతుందని తెలియ జేశారు. ఏ.రష్మిత తృతీయ, ఎం.జాహి త్‌శ్రీనందన్ 5వ బహుమతి, జిలా స్య 5వ బహుమతులు పొదారు. మిగిలిన 25 మందికి కన్సోలేషన్ ప్రెసెస్ అందజేశారు. 34 మందికి గోల్డ్‌మెడల్స్, వీఆర్ట్ కిట్స్ మెరిట్ సర్టిఫికెట్స్ క్లాస్మేట్ జామెంట్రీ బాక్స్ ఫింగర్స్ హెడ్సెట్ ధా శక్తిని పెంపొంది ంచుకో వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ శ్రీదేవి, డీన్ సతీష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సరిత, ఏఓ విజయ్‌కృష్ణ, ప్రైమరీ జోనల్ ఇన్‌చార్జ్ పూజ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న దృశ్యం

నారా లోకేష్ నోరు అదుపులో పెట్టుకో.. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించం
- వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నారా లోకేష్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తేఉపేక్షించబోమని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు హెచ్చరించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడు తూ.. యువగళం పాదయాత్రలో సంద్యాల జిల్లాలోని డోన్‌లో దళితులను కించ పరిచేలా నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తొలి నుంచి టీడీపీ నేతలు దళితులు అంటే చిన్న చూపు చూస్తునారన్నారు. గతంలో దళితులకుటుంబంలో ఎవరైనా పుట్టాని అను కుంటరా అని వ్యాఖ్యలు చేశారని, నేడు దళితులు పీకిందేమీ లేదని నారా లోకేష్ మాట్లాడారని, దళితులు అంటే మీకెందుకు అంత కడుపు మంట అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేయడాన్ని జీర్ణించుకోలేని టీడీపీనేతలు దళితులను కించ పరిచేలా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా టీడీపీనేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దళితులకు నారా లోకేస్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎగ్గుల శ్రీనివాసులు

పేదల ఆకలి తీర్చడమే ఇఫ్తారు..ఉద్దేశ్యం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్‌మాసంలో కఠోర ఉపవాస దీక్షలో ఉన్న పేదల ఆకలి తీర్చడమే ఇఫ్తారు విందు ఉద్దేశ్యమని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మారుతి నగర్ మసీదులో వైసీపీ నాయకులు శివరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజర య్యారు. తొలుత ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అనంతరం ముస్లింలకు ఇఫ్తారు విందును వడ్డించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు అనంత చంద్రారెడ్డి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నిహార్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డుచైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైసీపీనే తల